సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

**తేదీ: 14/05/2019**

**ది జామ్‌పేట కో-అపరేటివ్ టౌన్ బ్యాంక్ లి., జామ్‌పేట, రాజమహేంద్రవరం, ఆంధ్ర ప్రదేశ్ – జరిమానా విధింపు**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు), సెక్షన్ 47A (1) (c) (సెక్షన్ 46 (4) తో కలిపి) తమకు దఖలుపరచబడిన అధికారాలతో, **ది జామ్‌పేట కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ లి., జాంపేట, రాజమహేంద్రవరం, ఆంధ్ర ప్రదేశ్‌పై** రూ. 50,000/- (ఏభైవేల రూపాయిలు) నగదు జరిమానా విధించింది. నిర్దిష్ట బ్యాంక్ నోట్ల (స్పెసిఫైడ్ బ్యాంక్ నోట్స్, ఎస్ బి ఎన్) స్వీకారం/మార్పిడికి సంబంధించి, రిజర్వ్ బ్యాంక్ జారీచేసిన నిర్దేశాలు/ఆదేశాలు/మార్గదర్శకాలు ఉల్లంఘించిన కారణంగా ఈ జరిమానా విధించబడినది.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పైన పేర్కొన్న బ్యాంకుకు షో కాజ్ నోటీస్ జారీచేసినది. దీనికి బ్యాంక్, వ్రాతపూర్వక జవాబు ఇచ్చినది. ఈ విషయమై వాస్తవాలు, బ్యాంక్ ఇచ్చిన జవాబు, ప్రత్యక్ష వినతులు పరిశీలించిన తరువాత, ఉల్లంఘనలు నిరూపితమైనట్లు, అవి జరిమానా విధించతగినవేనని, రిజర్వ్ బ్యాంక్ నిర్ధారణకు వచ్చినది.

**శైలజా సింగ్**
డిప్యూటీ జనరల్ మానేజర్

**పత్రికా ప్రకటన: 2018-2019/2667**